www.prajasakti.com

ప్రజాశక్తి

బుధవారం 26 మార్చి 2025

విజయవాడలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన నిర్వహించిన కలెక్టర్లు, ఎస్‌పిల సమావేశంలో పాల్గొన్న అన్నమయ్య జిల్లా కలెక్టర్ చామకూరి శ్రీధర్, ఎస్‌పి విద్యాసాగర్ నాయుడు

అరటి రైతులకు క(న)ష్టం

- అమాంతంగా పడిపోయిన ధరలు
- నెలలోపే 50 శాతం తగ్గుదల
- మరో షాకిచ్చిన గాలివాన
- కోలుకోలేని స్థితిలో రైతులు
- పరిహారం, గిట్టుబాటు ధరల కోసం ఎదురుచూపు

అరటి రైతులకు ఈ ఏడాది తీవ్ర స్థాయిలో కష్టాలు, నష్టాలు వెంటాడుతున్నాయి. ఒక పక్క ధరలు లేక ఆందోళన చెందుతుంటే మరో వైపు ఇటీవల సంభవించిన గాలివాన వారిని మరింత కుంగదీసింది. ముఖ్యంగా అరటి ధరలు రోజురోజుకూ తగ్గుతున్నాయి, నెలలోపే 50 శాతం మేర పడిపోయాయి. దీనికి లింగాల మండలంలో తోడు ఈనెల 22, రాత్రి గాలివానకు చేతికి వచ్చిన పంట నేలకొరిగింది. రైతులకు మరో మారు నష్టం, కష్టం తప్పలేదు. మరో వైపు పంట సాగైన రైతులు గిట్టుబాటు ధర కోసం ఎదురు చూస్తున్నారు.

ప్రజాశక్తి- పులివెందుల టౌన్

గత నెలలోనే ఉద్యానవన రైతుకు ఊతమిస్తున్నామని అధికారులు, ప్రజాప్రతినిధులు పెద్దఎత్తున ప్రకటనలు చేశారు. అదే సమయంలో విదేశాలకు ఎగుమతి చేయడం ద్వారా మంచి ధర రైతుకు దక్కుతున్నట్లు కూడా ఉపన్యాసాలు ఇచ్చారు . సరిగ్గా నెల తిరిగిలోపు అరటి ధరలు నేల చూపులు చూస్తున్నాయి. 25 రోజుల్లోనే అరటి ధర సగానికి పైగా పడిపోయింది. కొనుగోలుదారులు కోసం రైతులు ఎదురుచూపులు చూసే పరిస్థితి నెలకొంది. పులివెందుల నియోజకవర్గంలో సుమారు 18 వేల ఎకరాలలో అరటి పంట సాగైంది. ఏడాదికి అరటి దిగుబడి సుమారు లక్షల టన్నులు వస్తుంది.

ఈ నెల 22వ తేదీ రాత్రి సంభవించిన గాలివానకు దెబ్బతిన్న అరటి పంట

నెలరోజుల లోపే సగం ధర పతనం

అరటి పంట చేతి కొస్తున్న సమయంలో ధరలు అమాంతంగా పడ పోతున్నాయి. నెలరోజుల ముందు వరకు అరటి టన్ను రూ. 30 వేల వరకు పలికింది. ఇప్పుడు రూ.10 వేల కూడా అడిగేవాడు లేడని రైతన్న ఆవేదన చెందుతున్నాడు. నియోజకవర్గంలో 4 వేల ఎకరాలకు పైగా చేతికి వచ్చిన అరటి పంట పడిపోవడంతో వ్యాపారులు తక్కువ ధరకు వరకు వస్తాయని ఆ కాయలను కొంటున్నారే తప్ప, బాగా ఉన్న కాయ లను కొనడానికి ముందుకు రావడంలేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తు న్నారు. కొనేవారు లేకపోవడంతో రైతులు ఏ రకంగా అమ్ము కోవాలో పాలుపోని పరిస్థితుల్లో ఉన్నారు. వ్యాపారులేమో బయట డిమాండ్ లేదంటూ ధరను ఆమాంతంగా తగ్గించారు. రైతులు ఎకరా నికి రూ. 1.50 లక్షల పెట్టుబడులు పెట్టి పంటలు సాగుచేస్తే ఇప్పుడు ధర తగ్గి నష్టపోయే పరిస్థితులు నెలకొనడంతో ఆందోళన చెందు తున్నారు.

ధర రోజురోజుకూ తగ్గిపోతోంది

లక్షలు ఖర్చు పెట్టి మూడు ఎకరాల్లో అరటి పంటను చేశాం. ఈ ఏడాది ప్రకృతి అనుకూలించడం దిగుబడులు బాగా వచ్చాయి. ధర. కూడా 25 రోజుల ముందు బాగుండటంతో ఈసారి సమస్యల నుంచి గట్టెక్కుతామని ఆశించాం. తీరా కోత దశకు వచ్చేనదికి చూస్తే దర అమాంతంగా పడిపోయింది. టన్ను రూ.13 వేలకు కూడా అడిగేవారు లేదు. **-కరుణాకర్ రెడ్డి, అరటి రైతు, లింగాల మండలం**

ఉచిత బీమా సౌకర్యం కల్పించాలి

ప్రభుత్వాలు అరటి రైతులకు ఉచిత బీమా పథకాన్ని కల్పిస్తే రైతుకు కొంత ఊరట కలుగుతుంది. ప్రకృతి వైపరీత్యాల వల్ల పంట నష్టపోతే బీమా వస్తుంది. దీంతో రైతుకు నష్టం ఉండదు. ఈ దిశగా ప్రజా ప్రతినిధులు ఆలోచించి రైతులకు న్యాయం చేయాలి

-మల్లి కేశవరెడ్డి, రైతు , లింగాల మండలం

రైతుకు గిట్టుబాటు ధర కల్పించాలి

ప్రభుత్వం రైతులకు గిట్టుబాటు ధర కల్పిస్తామని ప్రకటనలు చేస్తోంది. ఇటీవల రైతుకు గిట్టుబాటు అందిస్తామని అధికారులు, ప్రజాప్రతినిధులు చెప్పారు. ఆచరణలో అమలు కావడం లేదు. ఎన్నో వ్యయ, ప్రయాసలు పడి పంటలు సాగు చేసే రైతుకు గిట్టుబాటు ధర మాత్రం లభించడం లేదు. ప్రభుత్వం అనేది రైతుకు గిట్టుబాటు ధర కల్పించి ఆదుకోవాలి. ఇప్పటికైనా ప్రభుత్వం అరటి రైతులను ఆదుకోకపోతే రైతుల పక్షాన పోరాటం చేస్తాం.

-తిరుపాల్ రెడ్డి, రైతు, పులివెందుల

'పెద్దిరెడ్డి' హయాంలోనే అభివృద్ధి : వైసిపి

ప్రజాశక్తి-మదనపల్లె అర్బన్

తంబళ్లపల్లె నియోజకవర్గంలో ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథ్‌రెడ్డి హయంలోనే అభివృద్ధి జరిగిందని వైసిపి ఎంపిపిలు, నాయకులు పేర్కొన్నారు. మంగళవారం మదనపల్లె పట్టణంలోని ఎంపీ మిథున్‌రెడ్డి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కురబలకోట, పిటిఎం ఎంపిపిలు భూదేవి, మహమ్మద్, పిటిఎం మండల కన్వీనర్ మల్లికార్జున, జిల్లా అధికార ప్రతినిధి జైసింహారెడ్డి, రాష్ట్ర మహిళా కార్యదర్శి రేవతి మాట్లాడుతూ ద్వారకనాథ్‌రెడ్డి ప్రతి పల్లెకు రోడ్డు, తాగు, సాగునీరు అందించడమే ధ్యేయంగా పనిచేశారన్నారు. పాఠశాలలను ఆధునీకరించి నాణ్యమైన విద్య అందించారన్నారు. రాష్ట్రంలోనే మొట్ట మొదటి సచివాలయం తంబళ్లపల్లెలోనే నిర్మితమైందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టి 10 నెలలు అవుతున్నా ఒక్క అభివృద్ధి పని చేసిన దాఖలాలు లేవన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన సూపర్ సిక్స్ హామీని తుంగలో తొక్కి ప్రజలను మోసం చేశారని ఆరోపించారు. ద్వారకనాథ్‌రెడ్డి నియోజకవర్గంలో మూడు రిజర్వాయర్లు ఏర్పాటు చేసి నీటి సమస్య లేకుండా చేసారన్నారు. కూటమి ప్రభుత్వం అభివృద్ధి చేయకపోగా రూ.650 కోట్లతో మంజూరు చేసిన హంద్రీ-నీవా కాలువ వెడల్పు పనులను రద్దు చేశారని విమర్శించారు. ఎమ్మెల్యే ద్వారకనాథ్‌రెడ్డిపై అనవసరమైన ఆరోపణలు చేస్తే సహించేది లేదని ఇలాంటి ఆరోపణల కన్నా అభివృద్ధిపై దృష్టి సారించాలన్నారు. కార్యక్రమంలో నాయకులు పద్మజారెడ్డి, మధుసూదన్‌రెడ్డి, చౌడేశ్వర, చాంద్ బాషా, మహేష్, టంగుటూరి విశ్వనాథ్, వలసపల్లి రవి పాల్గొన్నారు.

మాట్లాడుతున్న వైసిపి ఎంపిపిలు, నాయకులు

నవోదయకు ఎంపికైన 'శ్రీభువన' విద్యార్థులు

ప్రజాశక్తి-పీలేరు

2025 సంవత్సరానికి జవహర్ నవోదయ విద్యాలయాల్లో 6వ తరగతి ప్రవేశానికి నిర్వహించిన ప్రవేశ పరీక్షలో పీలేరు శ్రీ భువన విద్యాలయం విద్యార్థులు ముగ్గురు అర్హత సాధించినట్లు కరస్పాండెంట్ ఉమా రమాదేవి, ప్రిన్సిపల్ గుణలక్ష్మి తెలిపారు. మంగళవారం ఆమె మీడియాతో మాట్లాడుతూ జనవరి 18న నవోదయ విద్యాలయ సమితి ప్రవేశ పరీక్ష నిర్వహించి, తాజాగా ఫలితాలను విడుదల చేసిందన్నారు. ఈ ఫలితాల్లో ఉమ్మడి చిత్తూరు జిల్లా, మదనపల్లి మండలం, వలసపల్లి జవహర్ నవోదయ విద్యాలయంలోని 80 ఖాళీలకుగాను పీలేరు శ్రీ భువన విద్యాలయం విద్యార్థులు వి.శ్రీదేవి, బి.అజయ్, వి.సుహాన తాసీన్ ఎంపికయ్యారన్నారు. వీరు తమ విద్యాలయంలో 5వ తరగతి చదివిన విద్యార్థులు నవోదయ ప్రవేశ పరీక్షకు శిక్షణ తీసుకుని, అర్హత సాధించడం తమకు ఎంతో సంతోషంగా ఉందని చెప్పారు. వారు జవహర్ నవోదయ విద్యాలయంలో ప్రవేశం పొందినందుకు గర్విస్తున్నామని తెలిపారు. ఈ విజయానికి తోడ్పడిన పాఠశాల బోధనా సిబ్బందికి వారు ప్రత్యేకంగా అభినందనలు తెలియజేశారు. ఎంపికైన విద్యార్థుల భవిష్యత్తుకు శుభాకాంక్షలు తెలియజేస్తూ, మరింత మంది విద్యార్థులు ఇలాంటి ఘనతలు సాధించాలని ఆకాంక్షించారు.

కేన్సర్ రోగులకు కేశదానం

ప్రజాశక్తి-మదనపల్లె అర్బన్

కేన్సర్ బాధితుల మోహాల్లో చిరునవ్వు చిందించడానికి హెల్పింగ్ మైండ్స్ గొప్ప సంకల్పంతో తలపెట్టిన హెయిర్ డోనేషన్ కార్యక్రమానికి మహిళలు, అమ్మాయిలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి కేశాలు దానం చేస్తున్నారు. మంగళవారం మదనపల్లెకు చెందిన ఉషారాణి, రమేష్ రాయల్, మాలతి దంపతుల కుమార్తె అభిరా రాయల్ హెల్పింగ్ మైండ్స్ కార్యాలయానికి విచ్చేసి కేశాలు దానం చేసి పలువురికి ఆదర్శంగా నిలిచారు. ఉషారాణి, అభిరాలకు ప్రశంస పత్రంతోపాటు పూలమొక్కలు బహుకరించారు. ఈ సందర్భంగా హెల్పింగ్ మైండ్స్ వ్యవస్థాపకుడు అబూబక్కర్ సిద్ధిక్ మాట్లాడుతూ వయసులో చిన్న వారైనా సేవా గుణంలో గొప్ప మనసును చాటుకుంటూ చిన్నారులు, యువతులు కేశాలు దానం చేయడం గొప్ప విషయమని పేర్కొన్నారు. అభిరా తల్లిదండ్రులు రక్తదాతలు గా ఉండటం విశేషం మని పేర్కొన్నారు. తల్లిదండ్రుల ప్రోత్సాహం వల్లే కేశాలు దానం చేసినట్లు చిన్నారి అభిరా చెప్పారు, ఇప్పటికే 70 మంది స్వచ్ఛందంగా ముందుకు వచ్చి కేశాలు దానం చేసారని, రాష్ట్ర వ్యాప్తంగా కేన్సర్ బాధితులకు ఎవరికైనా విగ్గులు కావాలంటే తమ సంస్థ ఉచితంగా పంపిణీ చేస్తుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో హెల్పింగ్ మైండ్స్ సభ్యులు బషీర్, కిరణ్, హర్ష, స్టూడియో 11 ఖాజా, వేదిక్ పాల్గొన్నారు.

కేశాలు దానం చేస్తున్న చిన్నారి అభిరా

ఉచిత న్యాయ సహాయాన్ని సద్వినియోగం చేసుకోవాలి : జడ్జి

ప్రజాశక్తి - రాజంపేట/బద్వేలు

ఉచిత న్యాయ సహాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని సీనియర్ సివిల్ జడ్జి, జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ సెక్రెటరీ ఎస్. బాబా ఫక్రుద్దీన్ అన్నారు. మంగళవారం జడ్జి ఎస్.బాబా ఫక్రుద్దీన్ రాజంపేట, బద్వేల్ సబ్ జైలు లీగల్ ఎయిడ్ క్లినిక్ లను సందర్శించారు. రిజిస్టర్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సబ్ జైల్ లీగల్ ఎయిడ్ క్లినిక్ ప్రాధాన్యతను తెలియజేశారు. జైలు లోపల ఖైదీల హక్కులు, ఉచిత న్యాయ సహాయము, లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ సిస్టం, ఖైదీలతో మాట్లాడి వారి కేసు వివరాలను, ఆరోగ్య విషయాలను అడిగి తెలుసుకున్నారు. ఉచిత న్యాయ సాయాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఏవైనా సమస్యలుంటే రాజంపేట మండల న్యాయ సమితిని, బద్వేలు మండల న్యాయ సేవా సమితిని, జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కడపలో సంప్రదించవచ్చని పేర్కొన్నారు. కార్యక్రమంలో రాజంపేట, బద్వేల్ సబ్ జైలు సూపరింటెండెంట్లు, ప్యానల్ న్యాయవాదులు, పారా లీగల్ వాలంటరీలు, ఖైదీలు పాల్గొన్నారు.

ఖైదీలతో మాట్లాడుతున్న జడ్జి బాబా ఫక్రుద్దీన్

నేడు హుండీ ఆదాయం లెక్కింపు

ప్రజాశక్తి- రాయచోటి : శ్రీ భద్రకాళీ సమేత శ్రీ వీరభద్రస్వామి దేవస్థానంలో బుధవారం ఉదయం 09 గంటలకు హుండీ ఆదాయం లెక్కించనున్నట్లు ఆలయ కార్య నిర్వహణ అధికారి డి.వి.రమణారెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. హుండీ లెక్కింపు కార్యక్రమంలో పాల్గొనేవారు సంప్రదాయ దుస్తులు ధరించి రావాలని తెలిపారు.

పోటీ పరీక్షలు ఏవైనా 'మురళీ' విద్యార్థులదే పైచేయి

ప్రజాశక్తి - రాయచోటి

జవహర్ నవోదయ స్కూల్, ఆల్ ఇండియా సైనిక్ స్కూల్, రాష్ట్రీయ మిలిటరీ స్కూల్(ఆర్ఎంఎస్) ఇలా పోటీ పరీక్షలు ఏవైనా మురళీ సైనిక్ అండ్ నవోదయ కోచింగ్ సెంటర్ విద్యార్థులే పై చేయిగా నిలిస్తున్నారు. పట్టణంలోని కొత్తపేటలో ఉన్న కోచింగ్ సెంటర్ విద్యార్థులు ప్రభంజనం సృష్టిస్తున్నారు. ఇటీవల విడుదలైన రాష్ట్రీయ మిలిటరీ స్కూల్‌కు జిల్లాలోనే మొట్ట మొదటి సారిగా పట్టణానికి చెందిన కోచింగ్ సెంటర్ విద్యార్థులు నితిన్, రాకేష్ రాష్ట్రీయ మిలిటరీ స్కూల్‌కు అర్హత సాధించారు. తాజాగా మంగళవారం విడుదలైన జవహర్ నవోదయ పాఠశాల ప్రవేశ పరీక్ష ఫలితాలలో ప్రభంజనం సృష్టిస్తూ మొదటి రౌండ్‌లో చర్విత, మిథున్ వైభవ్ రెడ్డి, రాఘవేంద్ర, దిలీప్ గౌడ్, నితిన్, శ్రీతన్య, దక్షత్, ఖ్యాతి, కార్తికేయ అనే విద్యార్థులు నవోదయ పాఠశాల ప్రవేశానికి అర్హత సాధించారు. తొమ్మిది సంవత్సరాలుగా మురళీ సైనిక్ అండ్ నవోదయ కోచింగ్ సెంటర్ అంచెలంచెలుగా ఎదుగుతూ విద్యార్థుల్లో దాగి ఉన్న నైపుణ్యతను బయటికితీస్తూ గ్రామీణ ప్రాంతాల నుంచి వచ్చిన పేద విద్యార్థులను మట్టిలో మాణిక్యాలుగా తయారు చేస్తున్నారు. తెలుగు రాష్ట్రాల్లోని కార్పొరేట్ పాఠశాలల్లో ఉచిత విద్య పొందే విధంగా వందలాదిమంది విద్యార్థులను ఉన్నత విద్యకు పంపుతున్నారు. మురళీ కోచింగ్ సెంటర్ విద్యార్థులు అంటే ఎవరూ లేరు సాటి.. వారికి వారే పోటీ అనే విధంగా దూసుకెళ్తున్నారు. మురళీ సైనిక్ నవోదయ కోచింగ్ సెంటర్ కరస్పాండెంట్ సరితాదేవి, ప్రిన్సిపాల్ లక్ష్మీ ప్రియల ఆధ్వర్యంలో కఠోర దీక్షతో, అంకితభావంతో పనిచేస్తున్న ఉపాధ్యాయ బృందం కృషితో నేడు జవహర్ నవోదయ పరీక్ష ఫలితాలలోఅత్యుత్తమ ఫలితాలు సాధించారు. జవహర్ నవోదయ పాఠశాల ప్రవేశ పరీక్ష ఫలితాలలో అర్హత సాధించిన విద్యార్థులను,ఉత్తమ ఫలితాలు సాధించేందుకు కృషి చేసిన ఉపాధ్యాయ బృందాన్ని కోచింగ్ సెంటర్ గౌరవ సలహాదారులు పి.వి నాగయ్య అభినందించారు.

ఇళ్ల తొలగింపునకు 31 వరకు గడువు

ప్రజాశక్తి-పీలేరు

పీలేరు పట్టణంలో ఆర్‌ఓబి నిర్మాణానికి అడ్డుగా ఉన్న ఇండ్లు తొలగింపలుకు ఆర్‌డిఒ ఈ నెలాఖరు వరకు గడువు ఇచ్చారు. మంగళవారం ఆయన స్థానిక రైల్వే గేటు సమీపంలో నిర్మాణంలో ఉన్న ఆర్‌ఓబి పనులను పరిశీలించారు. అలాగే నిర్మాణానికి రోడ్డుకు ఇరువైపులా అడ్డుగా ఉన్న కొన్ని ఇండ్ల తొలగింపకు రెవెన్యూ అధికారులు మార్కింగ్ చేసినప్పటికీ గృహ యజ మానులు అడ్డుపడుతుండడంతో నిర్మాణం పనులకు అంతరాయం జరుగుతోంది. నాలుగు రోజుల క్రితం తహశీల్దారు భీమేశ్వరరావు స్థల పరిశీలన చేసి వారికి నాలుగు రోజులు గడువు ఇచ్చారు. అయితే ఆగడు చాలాదని, ఇండ్ల యజమానులు చెప్పడంతో ఆ గడువును ఆర్‌డిఒ ఈ నెల 31 వరకు పొడిగించారు. ఆ తర్వాత నిర్మాణాలను తొలగించాల్సిందేనని ఆయన స్పష్టం చేశారు. ఇచ్చిన గడువులోగా నిర్మాణాలు తొలగించి ఆర్‌ఓబి పనులకు సహకరించాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో తహశీల్దారు భీమేశ్వరరావు, సిఐ యుగంధర్, హౌసింగ్ డిఈ రమణయ్య, తదితరులు పాల్గొన్నారు.

ఆర్‌ఓబి నిర్మాణానికి అడ్డుగా ఉన్న ప్రాంతాన్ని పరిశీలిస్తున్న ఆర్‌డిఒ

ఇళ్ల నిర్మాణాల లక్ష్యాలను పూర్తి చేయాలి : ఆర్‌డిఒ

ప్రజాశక్తి-పీలేరు

ప్రభుత్వ పక్కా గృహాల నిర్మా ణాల్లో నిర్దేశిత లక్ష్యాల మేరకు పనులను పూర్తి చేయించాలని రాయచోటి ఆర్‌డిఒ శ్రీనివాసులు తెలిపారు. మంగళవారం పీలేరు తహశీల్దారు కార్యాలయంలో గృహ నిర్మాణ శాఖ అధికారులు, విఆర్‌ఒ లతో గృహ నిర్మాణాల పురోగతిపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పంచాయతీల పరిధిలోని ఎన్టీఆర్ కాలనీల్లో వీఆర్వోలతో గృహ నిర్మాణ శాఖ అధికారులు సమన్వయం చేసుకుని లబ్ధిదారులను చైతన్యవంతం చేయాలని సూచించారు. లక్ష్యం మేరకు నిర్మాణాలు చేపట్టి పురోగతి చూపాలని స్పష్టం చేశారు. ప్రభుత్వం గృహ నిర్మాణాల కోసం ఎస్టీలకు రూ.75 వేలు ఎస్సీలు, చేనేత కార్మికులు, బిసిలకు రూ.50 వేలు వంతున ఒక్కొక్కరికి ప్రభుత్వం అందజేస్తున్న అదనపు సాయంపై లబ్ధిదారులకు అవగాహన కల్పించాలని సూచించారు. గృహ నిర్మాణ విషయంలో అలసత్వం వహిస్తే సహించబోమని, సమిష్టిగా లక్ష్యం వైపు పనిచేసే విధంగా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు.

మాట్లాడుతున్న ఆర్‌డిఒ శ్రీనివాసులు

క్రమశిక్షణ, సేవా భావానికి ప్రతీక స్కౌట్

డిప్యూటీ డిఇఒ శివప్రకాష్‌రెడ్డి

ప్రజాశక్తి - రాయచోటి

విద్యార్థులలో చిన్న నాటి నుండే క్రమ శిక్షణతో పాటు దేశభక్తి, సామాజిక సేవా భావాలను పెంపొం దించడానికి బాల భటుల ఉద్యమం(స్కౌట్స్ అండ్ గైడ్స్) తోడ్పడుతుందని ఉప విద్యాశాఖ అధికారి శివ ప్రకాష్ రెడ్డి అన్నారు. పట్టణం బాలికోన్నత పాఠశాలలో స్కౌట్ మాస్టర్లకు, గైడ్ కెప్టెన్లకు మంగళవారం నిర్వహించిన ఒకరోజు శిక్షణ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా యూనిట్ లీడర్లను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రతి పాఠశాలలో స్కౌట్ యూనిట్‌ను తప్పనిసరిగా ఏర్పాటు చేయాలన్నారు. స్కౌట్‌లో ప్రవేశం పొందిన విద్యార్థుల వివరాలను ఈనెల 31లోపు bsgindia.org ఆన్‌లైన్ పోర్టల్‌లో నమోదు చేయాలన్నారు. స్కౌట్‌లో చేరడం ద్వారా విద్యార్థి దశ నుండే తల్లిదండ్రులతో, గురువులతో మర్యాదపూర్వకంగా వ్యవహరిస్తూ సమాజం పట్ల బాధ్యతగా ఉండే అవకాశం ఏర్పడుతుందన్నారు. అనంతరం పాఠశాలల్లో నిర్వహించాల్సిన స్కౌట్ కార్యకలాపాల గురించి యూనిట్ లీడర్లకు జిల్లా కార్యదర్శి మడితాటి నరసింహారెడ్డి అవగాహన కలిగించారు. కార్యక్రమంలో స్కౌట్స్ అండ్ గైడ్స్ జిల్లా ట్రెజరర్ మార్ల ఓబుల్ రెడ్డి, ఎఎస్‌ఒసి లక్ష్మీకర్, రిసోర్స్ పర్సన్ గురు ప్రసాద్ రెడ్డి, రాజంపేట, రాయచోటి డివిజన్లలోని స్కౌట్ మాస్టర్స్, గైడ్ కెప్టన్స్, కబ్ మాస్టర్స్, ఫ్లాక్ లీడర్స్ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న డిప్యూటీ డిఇఒ శివ ప్రకాష్‌రెడ్డి

పన్ను బకాయిదారులకు 50 శాతం వడ్డీ రాయితీ

- మున్సిపల్ కమిషనర్ వాసుబాబు

ప్రజాశక్తి-రాయచోటి

ఇంటి పన్ను బకాయిదారులకు ఏకకాలంలో బకాయిలు చెల్లించే నిమిత్తం ప్రభుత్వం 50 శాతం వడ్డీ రాయితీనిస్తూ ఒక సదావకాశాన్ని కల్పించినట్లు మున్సిపల్ కమిషనర్ వాసుబాబు తెలిపారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ప్రభుత్వం రాయచోటి పురపాలక సంఘానికి ఇంటి పన్ను, ఖాళీ స్థలాలపై పన్ను బకాయిలను వసూలు చేయడానికి ఒక ప్రత్యేక పథకాన్ని ప్రకటించిందన్నారు. సాధారణంగా పన్నులు సకాలంలో చెల్లించకపోతే (మొదటి అర్ధ సంవత్సరానికి జూన్ చివరి వరకు, రెండవ అర్ధ సంవత్సరానికి డిసెంబర్ చివరి వరకు) బకాయిలపై రెండు శాతం వడ్డీ విధిస్తామని పేర్కొన్నారు. పన్ను బకాయిల వసూలును మరింత మెరుగుపరచడానికి, పన్ను చెల్లింపుదారులను ప్రోత్సహించడానికి ప్రభుత్వం ఒక సదవకాశాన్ని కల్పించిందన్నారు. ఈ పథకం ప్రకారం ఇంటి పన్ను, ఖాళీ స్థలాల పన్ను బకాయిలను (గత ఆర్థిక సంవత్సరాల బకాయిలు, ప్రస్తుత ఆర్థిక సంవత్సరం బకాయిలు కలిపి) ఒకేసారి ఏక మొత్తంలో ఈ నెల 31వ తేదీలోగా చెల్లిస్తే వడ్డీపై 50 శాతం రాయితీ లభిస్తుందన్నారు. మిగిలిన 50 శాతం వడ్డీ మాత్రమే చెల్లించాలన్నారు. మిగతా 50 శాతం వడ్డీ మాఫీ చేస్తామని తెలిపారు. ఈ సౌలభ్యం ఈ ఆర్థిక సంవత్సరంలో ఇప్పటికే బకాయిలు లేకుండా పన్నులు చెల్లించిన వారికి కూడా వర్తిస్తుందన్నారు. వారి వడ్డీలో 50 శాతం రాయితీ రాబోయే ఆర్థిక సంవత్సర పన్నులకు జమ చేస్తామని పేర్కొన్నారు. ప్రభుత్వం ఉత్తర్వులను జిఒ ఎంఎస్ నెం.46 ద్వారా ఈ నెల 25వ తేదీన జారీ చేసిందన్నారు. ఈ అవకాశాన్ని రాయచోటి పట్టణంలోని పన్నుల బకాయిదారులు ఉపయోగిం చుకోవాలని, ఈ నెల 31 లోపు బకాయిలను 50 శాతం వడ్డీతో చెల్లించి, పురపాలక సంఘాల అభివృద్ధిలో భాగస్వాములు కావాలని కోరారు.ఈ పథకం ద్వారా పన్ను బకాయిల భారాన్ని తగ్గించుకోవడంతో పాటు, పురపాలక అభివృద్ధికి దోహదపడే అవకాశం ప్రజలకు లభిస్తుందన్నారు. అవకాశాన్ని పట్టణ ప్రజలు సద్వినియం చేసుకోవాలని తెలిపారు.

మాట్లాడుతున్న కమిషనర్ వాసుబాబు

ప్రజా సమస్యల పరిష్కారానికే ప్రజాదర్బార్

- ఎమ్మెల్యే షాజహాన్‌బాషా

ప్రజాశక్తి-మదనపల్లె అర్బన్

ప్రజాసమస్యలను తెలుసుకుని వాటిని పరిష్కరించేందుకే ప్రజా దర్బార్ నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్యే షాజహాన్ బాషా తెలిపారు. మంగళవారం తననివాసం వద్ద నిర్వహించిన ప్రజాదర్బార్ కార్యక్రమంలో పెద్దఎత్తున ప్రజలు వినతులు అందజేశారు. తాగునీటి సమస్యలు, రెవెన్యూ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ అర్జీలు అందజేశారు. ఈ సందరరేగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడి 10 నెలలు కావస్తున్నా గత వైసిపి పాలనలో పరిష్కారం కానీ ఎన్నో రెవెన్యూ సమస్యలతో ప్రజలు నేటికీ ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. రెవెన్యూ సమస్యల పరిష్కారం కోసం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రత్యేక ప్రణాళికలు రూపొందించి గ్రామసభలు నిర్వహించినా కొందరు రెవిన్యూ అధికారుల అలసత్వంతో సమస్యలు నేటికీ పరిష్కారం కాకపోవడం విచారకరన్నారు. ప్రజా దర్బార్ నందు వచ్చే ఫిర్యాదుల సత్వర పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కే.ప్రమీల, తెలుగుదేశం నాయకులు పాల్గొన్నారు.

ప్రజాదర్బార్‌లో వినతులు స్వీకరిస్తున్న ఎమ్మెల్యే షాజహాన్‌బాషా

ఎంపిడిఒకు వినతిపత్రం అందిస్తున్న పంచాయతీ కార్యదర్శులు

పంచాయతీ కార్యదర్శులపై పని ఒత్తిడి తగ్గించాలి

ప్రజాశక్తి-కలకడ

పంచాయతీ కార్యదర్శులపై పని ఒత్తిడి తగ్గించాలని మండలం లోని పంచాయతీ కార్యదర్శులు ఎంపిడిఒ అబ్దుల్‌రహీంకు వినతిపత్రం సమర్పించినట్లు తెలిపారు. మండలంలోని సచివాలయాలలో పంచాయతీ కార్యదర్శులకు విధులు నిర్వహిస్తున్న వారికి అదనపు బాధ్యతలు ఇవ్వడంతో పని ఒత్తిడి అధిక అధికమవుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. సచివాలయాల్లో మా విధులు సక్రమంగా నిర్వహించేందుకు పని వత్తిడి తగ్గించాలని అన్నారు. మాకు మా విధులు కాకుండా అదనంగా 15 విధులను ఇవ్వడం వల్ల పని ఒత్తిడి ఎక్కువై అనారోగ్యాల బారిన పడుతున్నామని అన్నారు. పని ఒత్తిడి నుంచి విముక్తి పరచాలని కోరారు.

కెజిబివిలో ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

ప్రజాశక్తి-నిమ్మనపల్లె

మండలంలోని ముష్టూరు కస్తూర్బాగాంధీ బాలిక పాఠశాలలో 2025-26 సంవత్సరానికి ఆరవ తరగతి, ఇంటర్ మొదటి సంవత్సరం ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు పాఠశాల ప్రిన్సిపల్ మని వెంకటమ్మ తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కెజిబివిలో నూతన విద్యా సంవత్సరానికి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు. 6వ తరగతిలో 40 సీట్లు, ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరంలో 40 సీట్లు, ఏడవ తరగతిలో 1, ఎనిమిదవ తరగతిలో 1, 9వ తరగతిలో 1, పదవ తరగతిలో 3, ఇంటర్మీడియట్ రెండవ సంవత్సరంలో 10 సీట్లు ఖాళీగా ఉన్నాయని తెలిపారు. ఆన్ లైన్ దరఖాస్తుల స్వీకరణ ఏప్రిల్ 11వ తేదీన ముగుస్తుందని అర్హులైన విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలన్నారు. పాఠశాలలో ప్రవేశం పొందే విద్యార్థులు ఆధార్ కార్డు, రేషన్ కార్డు, పాస్ పోర్ట్‌సైజ్ ఫోటో, కుల, ఆదాయ ధ్రువీకరణ పత్రాలు, తల్లిదండ్రుల ఆధార్ కార్డు, బ్యాంకు ఖాతా పాస్‌బుక్ జిరాక్స్, విద్యార్థిని పూర్తి చిరునామా, ఫోన్ నెంబర్లతో సహా జిరాక్స్ కాపీలు పాఠశాలకు అందించినట్లయితే స్థానికంగా ఆన్‌లైన్ చేస్తామని చెప్పారు. పాఠశాలలో విద్యార్థులకు హాస్టల్ సదు పాయం, నాణ్యమైన ఆహారం, ఇంగ్లీష్ మాధ్యమంలో బోధన, ప్యానెల్ బోర్డు ద్వారా విద్యాబోధన, ఆహ్లాదకరమైన వాతావరణంలో పాఠశాల నిర్వ హణ ఉంటుందన్నారు. అర్హులైన వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

రికార్డులను పరిశీలిస్తున్న లోకవర్ధన్

సకాలంలో వైద్య సేవలు అందించాలి

ప్రజాశక్తి-తంబళ్లపల్లె

ఆరోగ్యశ్రీ, 104,108 వైద్య సేవలు సకాలంలో అందించే విధంగా కృషి చేయాలని ఎన్‌టిఆర్ వైద్య సేవ జిల్లా కో-ఆర్డినేటర్ లోకవర్ధన్ తెలిపారు. మంగళవారం ఆయన పిహెచ్‌సిలోని ఆరోగ్యశ్రీ విభాగాన్ని తనిఖీ చేశారు. రికార్డులను పరిశీలించారు. ఆరోగ్యశ్రీ సమాచారంపై ఆరోగ్య మిత్ర శ్రీలక్ష్మిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం 108 వాహనాన్ని తనిఖీ చేసి రికార్డులు పరిశీలించారు.108 వాహనం ద్వారా గ్రామీణులకు అందుతున్న వైద్య సేవలపై ఆరా తీశారు. గ్రామీణ ప్రాంత ప్రజలకు 104,108 వైద్య సేవలను ఇంకా మెరుగుగా, సకాలంలో అందించాలని సూచనలు ఇచ్చారు. ఆయన వెంట 108 ఈఎంటి అనురాధ, పైలట్ రెడ్డి ప్రసాద్ పాల్గొన్నారు.

శక్తి యాప్ మహిళలకు రక్ష

ప్రజాశక్తి - చాపాడు (మైదుకూరు)

మైదుకూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శక్తి యాప్ ఇన్‌స్టాలేషన్, డెమో కార్యక్రమాన్ని అర్బన్ పోలీస్‌స్టేషన్ సిబ్బంది, వైస్ ప్రిన్సిపల్ సుభాన్ సాహెబ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వైస్ ప్రిన్సిపల్ సుభాన్ సాహెబ్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం విడుదల చేసిన శక్తి యాప్ మహిళలకు ఆపద సమయంలో శ్రీరామరక్ష అని తెలిపారు. మొబైల్ వినియోగిస్తున్న ప్రతి మహిళ ఈ శక్తి ఆప్‌ను ఇన్‌స్టాల్ చేసుకోవాలన్నారు. అత్యవసర సమయాల్లో వినియోగించాలని సూచించారు. మహిళా కానిస్టేబుల్ తులసి మాట్లాడుతూ విద్యార్థినులు ఫేస్‌బుక్, ట్విట్టర్, ఇన్‌స్ట్రాగ్రామ్ ద్వారా అపరిచిత వ్యక్తులతో మాట్లాడటం మంచిది కాదన్నారు. వివిధ రకాల ఆకర్షణకు గురిచేసి లొంగదీసుకుని చివరికి తమ ప్రాణాలకు ముప్పు తెచ్చేలా ఉన్న చెడు స్నేహాలకు దూరంగా ఉండాలన్నారు. కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుళ్లు జివి లక్ష్మయ్య, మురళి, టీం సభ్యులు, కళాశాల సీనియర్ అద్యాపకులు రామేశ్వర్‌రెడ్డి, ఎన్‌ఎస్‌ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ పివి కృష్ణారెడ్డి, మహిళా అధ్యాపకురాలు అనురాధ లక్ష్మి, సుబ్బరాయుడు, రాధారామ్, చెన్న రాయుడు, విద్యార్థులు పాల్గొన్నారు.

పేదలకు నిత్యావసర సరుకులు పంపిణీ

ప్రజాశక్తి - వేంపల్లె

స్థానిక రాజీవ్ నగర్ కాలనీలో ఉన్న అమ్మ అనాథ వృద్ధాశ్రమంలో వృద్ధులకు, పేదలకు నిత్యావసర సరుకులను పంపిణీ చేశారు. మంగళవారం కడప విద్యుత్ ఉద్యోగుల సామాజిక సేవా సంఘం ఆధ్వర్యంలో అమ్మ అనాథ వృద్ధాశ్రమంలో, లింగాల గ్రామం వద్ద ఉన్న దీనబంధు మానసిక విభిన్న ప్రతిభావంతుల ఆశ్రమంలో నిత్యావసర సరుకులను విద్యుత్ శాఖ పులివెందుల డివిజన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ప్రసాద్‌రెడ్డి చేతుల మీదుగా అందజేశారు. పేదలను ఆదుకోవాలనే ఉద్దేశంతో విద్యుత్ ఉద్యోగుల సామాజిక సేవా సంఘం ఇలాంటి పలు సేవా కార్యక్రమాలు చేపట్టుతున్నట్లు ప్రసాద్‌రెడ్డి చెప్పారు. పేదలకు సేవ చేయడం అనేది గొప్ప అవకాశమన్నారు. కార్యక్రమంలో విద్యుత్ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు కె.రమేష్, కార్యదర్శి జి.నాగశేషారెడ్డి, కోశాధికారి ఎన్.నరసింహులు పాల్గొన్నారు.

పేరు మార్పు

అన్నమయ్య జిల్లా, పుల్లంపేట మండలం, టీ బలిజపల్లి గ్రామం డోర్ నెంబర్ 6/43 కాపుర స్తులైన యద్దల వెంకటేసు గారి భార్యనైన యద్దల విజయలక్ష్మి అను నేను ఈ దినం నుండి యద్దల లక్ష్మిప్రసన్న భర్త యద్దల వెంకటేసుగా పేరు మార్చుకున్నాను.

పేరు మార్పు

అన్నమయ్య జిల్లా, ఓబులవారిపల్లి మండలం, చిన్నంపల్లి గ్రామం, డోర్ నెంబర్ 4/44 కాపురస్తు లైన పలుకూరు గోవింద్ రాజు గారి కుమారుడనైన పలుకూరి జగదీష్ అను నేను ఈ దినం నుండి పలుకూరి జస్వంత్ రాజు తండ్రి పలుకూరి గోవింద్ రాజుగా పేరు మార్చుకున్నాను.

IN THE COURT OF THE IInd ADDITIONAL DISTRICT JUDGE, MADANAPALLI.
O.S.No. 39/2022

Ane@Pothabolu Nagarathnamma @ Nagarathnamma and another. **...Plaintiffs**

Vs

Ane @ Pothabolu Venkatramana and others. **...Defendants**

SUIT SUMMONS TO

D2. Kadirappagaari Mallika W/o K.Venkatramana, D/O Ane @ Pothabolu Venkatramana
D3. Ane@pothaboolu Bhuvaneswari D/o Venkatramana Both are residing at D.N 0.3-249-9-8,2nd house near Mosque, Near Industrial Estate, CTM Road, Madanapalli.

పై కేసును 08.04.2025వ తేదీన వాయిదా ఉన్నది. పై కేసు విషయంగా మీరు పై తేదీన మీరు పై కోర్ట్ నందు నేరుగా గాని, వకీలు గారి ద్వారా గాని హాజరు కావలెను. లేనంతట మిమ్ములను పరోక్షంగా తీర్మానించబడును.

//By Order of the Court//
G.M.REDDY, M.Com., LLB.
Advocate,
Madanapalli.

మండుతున్న ఎండలు

- **బానుడి ఉగ్రరూపం**
- **ఉక్కపోతతో జనం ఉక్కిరి బిక్కిరి**
- **మూగజీవాలు విలవిల**



ప్రజాశక్తి-రామసముద్రం

ఆంధ్రా ఊటీ ప్రాం తంగా పేరున్న మదన పల్లి నియోజ కవర్గంలో రోజు రోజుకూ భానుడి ఉగ్రరూపం దాల్చి భగ భగ మంటు న్నాడు. పది రోజుల క్రితం వరకు చల్లటి గాలితో సేదతీరిన జనానికి ఇప్పుడిప్పుడే ఉక్కపోత మొదల వుతోంది. వారం రోజులుగా ఎండ తీవ్రత పెరు గుతూ వస్తోంది. అప్పుడే ఎండలు బాబోయ్ ఎండలు అంటున్నారు.మార్చి నెలలోనే ఎండ తీవ్రత ఇలా ఉంటే ఇక మే నెలలో భానుడి ప్రతాపం ఎలా ఉంటుందో ప్రజలు ఆందోళన చెందుతున్నారు. గత అయిదు రోజులుగా ఉష్ణోగ్రతలు 36 నుంచి 37 డిగ్రీలకు చేరుకున్నాయి. వేసవిలో తగిన జాగ్రత్తలు పాటించకపోతే వడదెబ్బకు గురయ్యే ప్రమాదం ఉందని వైద్యులు చెబుతున్నారు. ఇక మండే ఎండలు రోజువారీ కూలీలపై భారీగా ప్రభావం చూపుతోంది. ఇక వీధి వ్యాపారులు, గొర్రెల కాపరులు, పశుపోషకులపై ప్రభావం చూపనుంది. ఎండ ధాటికి మధ్యాహ్నం ప్రధాన రహదారులు నిర్మానుష్యంగా మారుతున్నాయి. కొందరు ఎండవేడి నుంచి రక్షణ కోసం గొడుగులు, టవల్స్ అడ్డుపెట్టుకోగా మహిళలు చున్నీలను కప్పుకుని తిరుగుతుండడం కనిపించింది. ఎండలు పెరుగుతుండడంతో రైతన్నల పరిస్థితి వర్ణణా తీతంగా మారింది. నియోజకవర్గంలో ప్రధానంగా టమా టో, కాలిఫ్లవర్, కొత్తిమీర, బంతి పూలు ఇతర పంటలు సాగులో ఉన్నాయి. పొలాలకు నీరు అందించేకి పగటి పూట వెళ్లాల్సి వస్తుండటంతో ఎండ ధాటికి ఇబ్బందులు పడుతున్నారు. వారం రోజులుగా పగటి పూట ఉష్ణోగ్ర తలు పెరుగు తున్నాయి. రాబోయే రోజుల్లో 40 డిగ్రీలు కూడా దాటే అవకా శాలున్నాయని నిపుణులు అంటున్నారు. వేసవిలో తగిన జాగ్రత్తలు తీసుకో కపోతే వడదెబ్బకు గురయ్యే ప్రమాదం ఉంది. ఒక్కోసారి ప్రాణాలకు ముప్పు కూడా ఏర్పడుతుంది. ఇతర వ్యాధులు వ్యాప్తి చెంద ుతాయి. వేసవిలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని వైద్యులు సూచిస్తున్నారు. వేసవిలో చమట ఎక్కువ పడుతుంది కనుక సాధ్యమైనంత వరకు ప్రతి ఒక్కరూ నాలుగు నుంచి ఐదు లీటర్ల నీటిని తీసుకోవాలి. కూల్‌డ్రింక్‌కు బదులు మజ్జిగ, పండ్ల రసాలు తాగడం ఉత్తమం. ఎండ నుంచి ఇంటికి వచ్చిన వారు నిమ్మరసం తాగాలి. వేసవి ఉపశమనం కోసం కర్బూజ, దోసకాయలు, ఇతర పండ్లను తీసుకోవాలి. సాధ్యమైనంత వరకు నల్లటి దుస్తులు ధరించకుండా బాగా వదులుగా ఉండే దుస్తులను ధరించాలి. ముఖ్యంగా చిన్నపిల్లలు, వృద్ధుల పట్ల జాగ్రత్తలు తీసుకోవాలి. అవసరమైతే తప్ప సాధ్యమైనంత వరకు ఇంటి పట్టునే ఉండడం మంచిది. తప్పనిసరిగా బయటకు వెళ్లాల్సి వస్తే ఉదయం 11 గంటలలోపు పని ముగించుకుని ఇంటికి చేరాలి. బయటకు వెళ్లే వారు ఎండ నుంచి రక్షణ కోసం కూలింగ్ గ్లాసెస్, టోపి, హెల్మెట్, గ్లౌజ్‌లు వాడాలి. బయటకు వెళ్లే ముందు సన్ స్క్రీన్ లోషన్ రాసుకోవాలి. మసాలాతో కూడిన ఆహారానికి సాధ్యమైనంత వరకు దూరంగా ఉంటే మంచిది. జంక్ ఫుడ్, ఫాస్ట్ ఫుడ్స్ జోలికి వెళ్లకుండా సంగటి, అంబలి తీసుకోవడం ద్వారా ఆరోగ్యానికి ఎంతో మేలు చేసిన వార మవుతాం. జొన్నలు, రాగులతో చేసిన అంబలి లేదా సంగటిని తీసు కోవ డం ద్వారా డీహైడ్రేషన్‌ను దూరం చేసుకోవచ్చు. శరీ రాన్ని వేసవి తాపం నుంచి దూరం చేసుకోవాలంటే సజ్జలు, జొన్నలు, రాగు లతో చేసిన వంట కాలకు ప్రాధాన్యత ఇవ్వాల్సిందే. ఎండాకాలం రాగి జావ రోజూ ఒక కప్పు తీసుకోవడం వల్ల డీహైడ్రేషన్‌కు చెక్ పెట్టవచ్చని వైద్యులు సూచిస్తున్నారు.

గొర్రెలను మేతకు తీసుకెళుతున్న రైతు

అంగన్వాడీ కేంద్రాల పటిష్టతపై దృష్టి : సిడిపిఒ

మాట్లాడుతున్న సిడిపిఒ సుజాత

ప్రజాశక్తి-నిమ్మనపల్లె

రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడీ కేంద్రాల పటిష్టతకు ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని మదనపల్లె ఐసిడిఎస్ ప్రాజెక్టు సిడిపిఒ సుజాత పేర్కొన్నారు. మంగళవారం మండలంలోని రెడ్డివారిపల్లి జడ్‌పి హైస్కూల్‌లో అంగన్వాడీ కార్యకర్తలకు జరుగుతున్న పోషన్ భీ..పఢైభీ శిక్షణా కార్యక్ర మాన్ని ఎంఇఒ నారాయణతో కలసి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సిడిపిఒ మాట్లాడుతూ అంగన్వాడీ కార్యకర్తలు ఈ శిక్షణ కార్యక్రమం ద్వారా తమ సామర్థ్యాలను మరింత మెరుగుపరుచుకోవాని అన్నారు. 0-3 సంవత్స రాలలోపు పిల్లలలో నవచేతన మైలురాళ్లను పరిశీలించి, తీసుకోవలసిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. 3-6 సంవత్సరాల మధ్య పిల్లలలో ఆదర్శీల కార్యక్రమం ద్వారా విద్యార్థులకు మెరుగైన ఆరోగ్యం, నాణ్యమైన విద్యలో పిల్లలు చురుగ్గా పాల్గొనేలా తయారు చేయాలన్నారు. అంగన్వాడీ కేంద్రాలలో పిల్లలకు ఇసిసిఇ పూర్వ ప్రాథమిక విద్య బలోపేతం చేయడం, పిల్లలలో మానసిక, శారీరక, భాషాభివృద్ధి, సామాజిక భావోద్వేగ, సృజనాత్మకతను పెంపొందించాలని సూచించారు. ఎంఇఒ మాట్లాడుతూ చిన్నతనం నుంచే విద్యార్థులకు సరైన పోషక విలువలు కలిగిన ఆహారాన్ని అందించడం వలన విద్యార్థులలో చురుకుదనం ఏర్పడుతుందన్నారు. తద్వారా పిల్లలు ఆరోగ్యంగా ఉంటూ, ప్రతి విషయాన్ని సునాయాసంగా నేర్చుకోగలరని అన్నారు. పోషక విలువల కలిగిన ఆహారం వలన పిల్లలలో జ్ఞాపకశక్తి మెరుగుపడుతుందని తెలిపారు. అంగన్వాడీ కేంద్రం ద్వారా ప్రతిరోజు మెనూ ప్రకారం పోషక విలువలు కలిగిన ఆహారాన్ని పిల్లలకు అందించాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో సూపర్వైజర్ భాను లక్ష్మీదేవి, చంద్రకాంత, అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

కురబలకోట ఎంపిపిగా భూదేవి ప్రమాణ స్వీకారం

- ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకానాథ్‌రెడ్డి అంగీకారం

ప్రజాశక్తి-బి.కొత్తకోట

తంబళ్లపల్లె ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథ్‌రెడ్డి ఆదేశాల కుర బలకోట మండల ఎంపిపిగా ఎం.జి.భూదేవి ఎంపిడిఒ గంగయ్య సమ క్షంలో మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. ఎంపిపి దస్తగిరి ఆరు నెలల పాటు ప్రభుత్వ కార్యక్రమాలకి అందుబాటులో ఉండనని సెలవు పెట్ట డంతో ఎంపిపిగా భూదేవిని ఎమ్మెల్యే ద్వారకనాథరెడ్డి పేరుని ఖరారు చేయ డంతో ఆమె మంగళవారం బాధ్యతలు చేపట్టారు.ఈ సందర్భంగా ఆమె మాట్లా డుతూ తనపై నమ్మకంతో ఎంపిపిగా నియమించిన ఎమ్మెల్యే ద్వారక నాథరెడ్డి, స్థానిక వైసిపి నాయకులు, అధికారులకు కృతజ్ఞతలు తెలి పారు. అందరితో కలిసి పనిచేసి మండల అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు. కార్యక్రమంలో వైసిపి మండల అధ్యక్షులు జి.మధుసూదన్ రెడ్డి, ఉమ్మడి చిత్తూరు జిల్లా బిఎస్‌ఎన్‌ఎల్ అడ్వైజరీ కమిటీ మెంబర్ ముద్ర దామో దర్‌రెడ్డి, వైసిపి పంచాయతీరాజ్ విభాగ అధ్యక్షులు, ఎంపిటిసి ఆనంద్ రెడ్డి, సర్పంచ్ ఈశ్వర్, ఎం.జి.సురేష్, ఈశ్వర్ రెడ్డి పాల్గొన్నారు.

ఎంపిపిగా బాధ్యతలు స్వీకరిస్తున్న భూదేవి

ప్రయాణికులకు ఆధునిక సౌకర్యాలు

ప్రజాశక్తి - వేంపల్లె

కూటమి ప్రభుత్వం ఆర్‌టిసి బస్టాండుల్లో ప్రయాణికులకు ఆధునిక సౌకర్యాలు కల్పిస్తుందని ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామగోపాల్‌రెడ్డి పేర్కొన్నారు. స్థానిక ఆర్‌టిసి బస్టాండును మంగళవారం పులివెందుల ఆర్‌టిసి డిపో మేనేజర్ రామకిష్ణ, డిఇ పోతురాజుతో కలిసి ఎమ్మెల్సీ పరిశీ లించారు. ఈ సందర్భంగా ప్రయాణికులు, స్థానికులు ఆర్‌టిసి బస్టాండ్‌ను త్వరగా ప్రారంభించాలని ఎమ్మెల్సీని కోరారు. ఇందుకు స్పందించిన ఎమ్మెల్సీ వెంటనే ఆర్‌ఎం గోపాల్‌రెడ్డికి ఫోన్ చేసి బస్టాండును ప్రారంభించే వరకు తాత్కాలికంగా బస్సులను బస్టాండులోకి వెళ్లేందుకు అనుమతి ఇవ్వాలని కోరారు. ఆర్‌ఎం సానుకూలంగా స్పందించడంతో బస్సులు బస్టాండులోకి వెళ్లేందుకు ఎమ్మెల్సీ దగ్గర ఉండి రహదారిలో మట్టిని తొలించి, బస్టాండులోకి బస్సులను పంపించారు. ప్రయాణికులు హర్షం వ్యక్తం చేశారు. అధికారికంగా రాష్ట్ర రవాణా శాఖ మంత్రి రాంప్రసాద్ రెడ్డి, జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి సవిత త్వరలో బస్టాండును ప్రారంభిస్తారని పేర్కొన్నారు. ప్రభు త్వానికి సంబంధం లేకుండా బస్టాండులో ఆర్‌ఒ ప్లాంట్ ఏర్పాటు చేయి స్తానని హామీ ఇచ్చారు. అదనపు సర్వీసులను కూడా పెట్ట నున్నట్లు తెలి పారు. కార్యక్రమంలో టిడిపి నేతలు డివి సుబ్బారెడ్డి, జివి రమణ, ఆర్‌వి రమేష్, పోతిరెడ్డి శివ, కావలి భానుకిరణ్, ప్రకాష్, ఏమిరెడ్డి కృష్ణారెడ్డి, జయ శంకర్ రెడ్డి, సాయి కృష్ణారెడ్డి, భాస్కర్ రెడ్డి, గోపాల్ రెడ్డి, పులివెందుల జన సేన ఇన్‌ఛార్జి డాక్టర్ హరీష్, రవిశంకర్, ఆర్‌టిసి అధికారులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి కృషి : ఎంపిడిఒ

ప్రజాశక్తి - ఎర్రగుంట్ల

గ్రామాల్లో కనీస వసతుల సమస్యలను తన దృష్టికి తెస్తే, వాటి పరిష్కారానికి కృషి చేస్తామని ఎంపిడిఒ వెంకటరమణ పేర్కొన్నారు. ఎర్రగుంట్ల ఎంపిడిఒ కార్యాలయంలో మంగళవారం ఉప మండలాధ్యక్షులు మల్లు మోహన్‌రెడ్డి అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశాన్ని నిర్వహించారు. రెవెన్యూ సమస్యలు ఏమైనా ఉంటే తమకు చెప్పాలని డిప్యూటీ తహశీల్దార్ యామిని సూచించారు. కోడూరు గ్రామ సర్పంచ్ వాసు దేవరెడ్డి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో భూగర్భ ఖనిజ సంపద టెస్టింగ్ నిమిత్తం భూముల్లో ఒఎన్‌జిసి అనే ప్రయివేట్ సంస్థ బోర్లు వేయ డం వల్ల విత్తనం సదరు రైతుకు రూ.3లక్షలు నష్టం వాటిల్లిందన్నారు. ఆ కంపెనీ నుంచి నష్ట పరిహారం ఇప్పించాలని కోరారు. ఇందుకు డిటి స్పం దిస్తూ సమస్యను విచారించాలని ఎఒకు సూచించారు. చిన్నదండ్లూరు సర్పంచ్ మాట్లాడుతూ రైతులకు రాయితీ ద్వారా ఇచ్చే యంత్రాలు, పరిక రాల గురించి ఎందుకు చెప్పడం లేదని ప్రశ్నించారు. గ్రామాలలో సచి వాలయాలలో సెక్రటరీలు లేరని, వీఆర్వోలు ఎప్పుడు వస్తారో తెలియదని, అసలు పనులు చేసే వారే లేరని సర్పంచులు సభ దృష్టికి తెచ్చారు. స్పం దించిన ఈఓపిఆర్డి రంతులయ్య చిలముకూరు, తిప్పలూరు, చిన్నదండ్లూరు, మాలపాడు గ్రామాలలో సెక్రటరీలు లేరన్నారు. ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లామని, త్వరలో నియమిస్తామన్నారు. నీటి సమస్య పరిష్కారానికి ప్రాధాన్యతనివ్వాలని అధికారులకు సూచించారు. డిఆర్‌ఒ సూచన మేరకు నల్లని దుస్తులు ధరించరాదని, మెత్తటి కాటన్ దుస్తులు వాడాలని ప్రజలకు తెలపాలని సూచించారు. సమావేశంలో వైద్యాధికారులు జ్యోత్స్న, శ్రీనాథ్ రెడ్డి, విద్యుత్ ఎఇ ప్రియదర్శన్ రెడ్డి పాల్గొన్నారు.

ప్రతి గ్రామానికి నీరు అందేలా చూడాలి

ప్రజాశక్తి - ముద్దనూరు : ప్రతి గ్రామానికి నీరు అందించాలని జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణాధికారి ఓబుళమ్మ అధికారులకు సూచించారు. గండికోట జలాశయం ప్రాజెక్టులో అంతర్భాగమైన సిపిడబ్ల్యూఎస్ పథకాన్ని మంగళవారం ఆమె సందర్శించారు. అనంతరం సంబంధిత ఇంజినీర్లు, కాంట్రాక్టర్, పంచాయితీ కార్యదర్శులు, ఇంజినీరింగ్ అసిస్టెంట్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండల కేంద్రంలోని ఒహెచ్‌ఎస్‌ఆర్ నీటి ట్యాంకును పరిశీలించారు. నీటి కొరత లేకుండా చూడాలని ముద్దనూరు పంచాయతీ కార్యదర్శి నరసింహులును ఆదేశించారు. కార్యక్రమంలో ఎంపిడిఒ ముకుందరెడ్డి, సిఇఒ టెక్నికల్ అడ్వైజర్ కిరణ్‌కుమార్ రెడ్డి, ఆర్‌డబ్ల్యూఎస్ డిఇ మోహన్ పాల్గొన్నారు.

న్యాయం జరిగే వరకూ పోరాటం

ప్రజాశక్తి - ఎర్రగుంట్ల : మండల పరిధిలోని కలమల్ల-పోట్లదుర్తి గ్రామాల మధ్య రోడ్డు ప్రమాదంలో సోమవారం సాయంత్రం మృతి చెందిన భార్యభర్తలు రాజారెడ్డి (40), సుజాత(35) బంధువులు మంగళవారం పోలీస్‌స్టేషన్ వద్ద ఆందోళన చేశారు. సోమవారం సాయంత్రం ప్రొద్దుటూరుకు ఎలక్ట్రికల్ స్కూటర్‌పై వెళుతున్న రాజారెడ్డి, సుజాతను వెనుకవైపు నుంచి వేగంగా వస్తున్న ఓమ్ని వ్యాన్ ఢీకొంది. రాజారెడ్డి అక్కడికక్కడే మృతి చెందాడు. తీవ్రంగా గాయ పడిన సుజాతను 108లో ప్రొద్దుటూరు ప్రభుత్వ ఆసుపత్రికి తర లించారు. మెరుగైన చికిత్స కోసం కర్నూలు ఆసుపత్రికి తీసుకెళ్తుండగా మార్గ మధ్యలో ఆమె మృతి చెందింది. రోడ్డు ప్రమాదం చేసిన వారితో కలమల్ల ఎస్‌ఐ లాలుచీపడ్డారని, కేసును నీరు గార్చే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపిస్తూ మృతుల బంధువులు పోలీస్‌స్టేషన్ ఎదుట మంగళవారం ధర్నా నిర్వహించారు. మాజీ ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి పోలీస్‌స్టేషన్ వద్దకు చేరుకొని బాధితులకు మద్దతు ఇచ్చారు. న్యాయం జరిగే వరకూ అండగా ఉంటానని హామీ ఇచ్చారు. ఎర్రగుంట్ల సీఐ నరేష్‌బాబు, ముద్దనూరు సిఐ బాధితులకు న్యాయం చేస్తామని హామీ ఇవ్వడంతో ఆందోళనను విర మించారు. కేసు దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు తెలిపారు.

తాటి ముంజలను విక్రయిస్తున్న వ్యాపారి

తాటి ముంజలకు భలే గిరాకీ

ప్రజాశక్తి-గాలివీడు

వేసవిలో శరీరం వేడిని తట్టుకొని సమాత స్థితిలో ఉంచడానికి పుచ్చకాయ, దోసకాయతో పాటు తాటిముంజలు వేసవిలో విరివిగా లభిస్తాయి. మండలంలోని పెద్దమండెం, కలిచర్ల గుడిసంచెరువు గ్రామాలలో తాటిచెట్లు ఎక్కువ ఉన్నాయి. గుడిసంచెరువు చెందిన పీరా మాట్లాడుతూ రెండు గ్రామాలలో 45 చెట్లను కొనుగోలు చేశామని, ఆ చెట్ల నుంచి తాటిమంజలును దింపుకొని వాటిని ఆటోలు వేసుకొని గాలివీడులో విక్రయిస్తామని చెప్పారు. డజను వంద రూపాయలకు విక్రయిస్తున్నట్లు చెప్పారు. ఎండలు ఎక్కువుగా ఉండటంతో తాటిముంజలను కొనుగోలు చేసేందుకు ప్రజలు మక్కువ చూపడంతో భలే గిరాకీ పెరిగిందని పేర్కొన్నారు.

జిఒ 77ను రద్దు చేయాలని వినతి

ప్రజాశక్తి - పులివెందుల టౌన్

పేద, బడుగు, బలహీన వర్గాల విద్యార్థులకు ఉన్నత విద్యను దూరం చేస్తున్న జిఒ నంబర్ 77ను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ ప్రగతిశీల రెవల్యూషనరీ విద్యార్థి యువ జన సంఘం (పిఆర్‌ఎస్‌వైఎఫ్) నాయకులు మంగళవారం పులివెందుల ఆర్‌డిఒ చిన్నయ్యకు వినతిపత్రం అందజేశారు. అనంతరం పిఆర్‌ఎస్‌వైఎఫ్ రాష్ట్ర కన్వీనర్ కన్నెలూరు శంకర్ మాట్లాడుతూ గత ప్రభుత్వం 2020 డిసెంబర్‌లో ప్రయివేట్ యూనివర్సిటీలు, పీజీ సెంటర్లు, ఇంజనీరింగ్ కళాశాలలు, ఎయిడెడ్ కళాశాలలో, పీజీ, ఎంబీఏ, ఎంసీఏ వంటి టెక్నికల్ కోర్సులు చేసే వారికి ఫీజు రియింబర్‌మెంట్ ఇవ్వబోమని చీకటి జిఒ 77ను విడుదల చేసిందన్నారు. కూటమి నాయకుల హామీ మేరకు ఆ జిఒను రద్దు చేయాలని కోరారు. కార్యక్రమంలో ఓరుగంటి నాగేంద్రబాబు పాల్గొన్నారు.

అన్ని రకాల సేవలు అందించాలి

ప్రొద్దుటూరు (పుట్టపర్తి సర్కిల్) : గర్భిణిగా నమోదైనప్పటి నుంచి సుఖ ప్రసవం వరకు అన్ని రకాల ఆరోగ్య సేవ లను అందిస్తూ జాగ్రత్తగా అవగాహన కల్పిం చాల్సిన బాధ్యత ఆశా, అంగన్వాడీ, ఆరోగ్య కార్య కర్తలపై ఉందని వైద్యాధికారి శ్రీనివాస్ పేర్కొన్నారు. మంగళవారం గోపవరం ఒకటవ సచివాలయాన్ని జిల్లా టాస్క్ ఫోర్స్ టీం జిల్లా గణాంకాధికారి రమేష్‌రెడ్డి సంద ర్శించారు. ఈ సందర్భంగా అయన మాట్లా డుతూ గర్భిణులకు రక్త హీనత లేకుండా చూడాలన్నారు. సమన్వయంతో పని చేయాలని సూచించారు. డిపిఎంయు నారాయణ, ఎఎస్ఒ జాకబ్, డిపిహెచ్‌ఎన్ఒ శాంతిలత, సిహెచ్ఒ కృష్ణమ్మ, సూపర్‌వైజర్ బిఎ వరప్రసాద్, సిహెచ్ఒ గంగాధర్, గౌతమి, మెర్సీ బేబీ, గంగ తులసి, ఎఎన్‌ఎంలు జ్యోతి, సుజాత, మేరీ, నాగలక్ష్మి పాల్గొన్నారు.

నిరాధార ఆరోపణలు తగవు

ప్రొద్దుటూరు (పుట్టపర్తి సర్కిల్) : అక్రమాలపై అధికారులకు ఫిర్యాదు చేస్తే సంఘాల పట్ల నిరాధారమైన ఆరోపణలు చేయడం తగదని విద్యార్థి, యువజన ప్రజా సంఘాల నాయకులు గడ్డం నరసింహులు, ఓబులేష్ కత్తి, జగన్, ప్రతాప్‌రెడ్డి పేర్కొన్నారు. ప్రెస్‌క్లబ్‌లో మంగళ వారం వారు విలేకరులతో మాట్లాడుతూ వెంకటేశ్వర డిగ్రీ కాలేజి కరస్పాండెంట్ హరి నారాయణ తమపట్ల ఆరోపణలు చేశారన్నారు. కాలేజీ అనుమతులను అక్రమ పద్ధతులలో సంపా దించి నిందించడం సరి కాదన్నారు. బయన్న, శీను, బెనర్జీ, దాసు పాల్గొన్నారు.

బెంగళూరు బేకరిలో అగ్నిప్రమాదం

- విద్యుత్ షార్ట్‌సర్క్యూట్‌తో రూ.6 లక్షల నష్టం

ప్రజాశక్తి - వేంపల్లె

స్థానిక నాలుగు రోడ్ల కూడలిలో విద్యుత్ షార్ట్ సర్క్యూట్ వల్ల బెంగళూరు బేకరిలో అగ్నిప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో స్వీట్‌కు చెందిన మెటీరియల్, మిషన్ దగ్ధమయ్యాయి. సంతోష్‌కుమార్ అనే వ్యక్తి బతుకుదెరువు కోసం వృషభాచలేశ్వర స్వామి దేవస్థానానికి చెందిన వాణిజ్య గదుల్లో బెంగళూరు బేకరిని నిర్వహిస్తున్నాడు. రోజూలాగే సోమవారం షాపుకు బీగాలు వేసి ఇంటికి వెళ్లాడు. మంగళవారం తెల్లవారుజామున 5 గంటల సమయంలో బెంగళూరు బేకరిలో నుండి దట్టమైన పొగ రావడంతో సమీపంలో ఉన్న దుకాణాపు యాజమాని నాగ సుబ్బారావు అనే వ్యక్తి సంతోష్‌కుమార్‌కు సమాచార మిచ్చాడు. సమాచారం అందుకున్న ఫైర్ అఫీసర్ శివరామిరెడ్డి సంఘటన వద్దకు తన సిబ్బందితో చేరుకుని మంటలను అదుపుచేశారు. బేకరిలోనే స్వీట్లు తయారీ చేస్తున్నందున విద్యుత్ షార్ట్ సర్క్యూట్ జరిగి ఉంటుందని ఫైర్ ఆఫీసర్ శివరామిరెడ్డి తెలిపారు. ప్రభుత్వం తనను ఆదుకోవాలని కోరాడు. మంటలను అదుపు చేయడంలో ఫైర్ సిబ్బంది సోలార్ బాషా, సురేంద్రనాథ్ రెడ్డి, రఫీ బాషా, నాగేశ్వర రెడ్డి పాల్గొన్నారు. **బేకరిని సందర్శించిన టిడిపి నేతలు..** ప్రమాదానికి గురైన బెంగళూరు బేకరిని టిడిపి ఫైనాన్స్ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ మహమ్మద్ షబ్బీర్ సందర్శించారు. ప్రభుత్వం నుండి పరిహారం మంజూరుకు కృషి చేస్తానని బాధితుడికి హామీ ఇచ్చారు.

క్రైం కార్నర్

టెంపో వాహనం బోల్తా : వ్యక్తి మృతి

ప్రజాశక్తి-బి.కొత్తకోట

టెంపో వాహనం బోల్తాపడి వ్యక్తి మృతి చెందిన సంఘటన మండ లంలో మంగళవారం చోటు చేసుకుంది. పోలీసుల వివరాల మేరకు.. మండల పరిధిలోని చలిమామిడి నుంచి కర్ణాటక రాష్ట్రం, రాయలపాడుకు మిద్దె మోల్డింగ్ పనులు చేయడానికి నలుగురు వ్యక్తులు టెంపో వాహనంలో వెళుతుండగా ప్రమాదం చోటు చేసుకుందని తెలిపారు. టేకులపెంట సమీపంలోని డొక్కల వంక దగ్గర టెంపో వాహనం బోల్తా పడిందని అన్నారు. ఈ ప్ర మాదంలో ఒరిస్సా రాష్ట్రానికి చెందిన సింహాచలం(40)సంఘటన స్థలం లోనే మృతి చెందాడని తెలిపారు. ఈ ఘటనపై విచారణ చేపట్టినట్లు పోలీసులు తెలిపారు.

మోసం చేసిన వ్యక్తిపై చర్యలు తీసుకోవాలి

ప్రజాశక్తి-చిట్వేలి

సిసి కెమెరాలు అమర్చుతామని నమ్మించి నగదును ఫోన్ పే ద్వారా తీసుకొని మోసం చేసిన వారిపై పోలీసు స్టేషన్ ఫిర్యాదు చేసినా ఇంత వరకు చర్యలు తీసుకోలేదని స్థానిక ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. బాధితుల వివరాల మేరకు..రాజంపేట ప్రాంతానికి చెందిన ఓ వ్యక్తి షాపులకు సిసి కెమె రాలు ఒకరోజులో అమర్చుతామని నమ్మించి జనవరి 11వ తేదీన రూ.16వేలు ఫోన్ పే ద్వారా తీసుకున్నాడని తెలిపారు. ఇంతవరకు ఆ వ్యక్తి సిసి కెమెరాలు అమర్చలేదన్నారు. గత నెల ఫిబ్రవరి 27వ తేదీన పోలీసు స్టేషన్ దృష్టికి తీసుకువెళ్లగా రాతపూర్వకంగా ఫిర్యాదు ఇవ్వమని వారు అడిగారని వెంటనే రాత పూర్వకంగా ఫిర్యాదు రాసి ఇచ్చామని తెలిపారు. ఫిర్యాదు చేసి మూడు వారాలు అవుతున్నా నిందితుడిపై చర్యలు తీసుకోలేదని తెలిపారు. మండలంలో మరికొందరిని ఇలా మోసం చేశారని చెబుతున్నారు. పోలీసు అధికారులు స్పందించి నిందితుడిపై చర్యలు తీసుకో వాలని కోరుతున్నారు.

గువ్వల చెరువు ఘాట్‌లో రోడ్డు ప్రమాదం

- ఇద్దరు దుర్మరణం

ప్రజాశక్తి - చింతకొమ్మదిన్నె

రాయచోటి నుండి కడపకు రాతి స్తంభాలుతో వెళుతున్న ట్రాక్టర్ అదుపుతప్పి ప్రమాదానికి గురైన సంఘటనలో డ్రైవర్ వెంకట చలపతి, సహాయకుడు మేకల ఆదినారాయణ మృతి చెందారు. మంగళవారం ఉదయం సుగాలి బిడికి గ్రామం సమీపంలోకి రాగానే ఒక్కసారిగా ట్రాక్టర్ ట్రాలీ వెనక ఎడమవైపు టైరు పేలడంతో ట్రాక్టరు అదుపు తప్పింది. ట్రాక్టరు ఒక్కసారిగా స్లో కావడంతో వెనకనే వేగంగా వస్తున్న కంకర్ లోడుతో ఉన్న టిప్పర్ ట్రాక్టర్ వెనక కుడి భాగంలో ఢీకొంది.